సావిత్రి బాయిపూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి

● 26 బీసీ కులాల రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ

సావిత్రిబాయిపూలే ఆధునికత, సాధికారికతల సమున్నత శిఖరం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆళ్ల రామకృష్ణ

రవీంద్రభారతి, జనవరి 4: భారత దేశ మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రిబాయిపూలేను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని, తొలగించిన 26 బీసీ కులాల రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ అన్నారు. సావిత్రిబాయిపూలే ఫౌండేషన్, ఎంబీసీ, డీఎన్‌టీ సంఘాల ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో సావిత్రిబాయి 193 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆళ్ల రామకృష్ణ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కిరణ్‌గౌడ్ రచించిన సావిత్రిబాయి పూలే ఆధునికత, సాధికారికతల సమున్నత శిఖరం పుస్తకావిష్కరణ చేశారు. మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఏక్‌నాథ్ చౌవాన్, రాజారామ్ పవర్, సాయిదీప్ తదితరులు పాల్గొన్నారు.

రామ మందిర అక్షింతల యాత్ర ..

గోషామహల్‌లో జరిగిన అక్షింతల యాత్రలో పాల్గొన్న బీజేపీ నాయకులు బి. గోపాల్‌జీ తదితరులు

అబిడ్స్, జనవరి 4 : అయోధ్య రామజన్మ భూమిలో ఈనెల 22వ తేదీన జరగనున్న రామ మందిర ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న అక్షింతల యాత్రలో భాగంగా గోషామహల్ వ్యాప్తంగా ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు గోపాల్‌జీ అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు అక్షింతలతో కూడిన కలశాలను బుధవారం గోషామహల్‌లో ఆయన పంపిణీ చేశారు. ఈ నెల 22న జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని అందరూ వీక్షించాలని ఆ రోజూ రాత్రి తమ ఇండ్లలో 5 దీపాలను వెలిగించాలని గోపాల్‌జీ కోరారు. దీపావళిలాగా ఈ మహా పర్వాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నో వందల ఏండ్ల కల సాకారం అవుతుందని, దీన్ని ప్రతి హిందువు పండుగలా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ యాత్రలో పాల్గొన్న నేతలు విద్యా షిండే, కె. రఘు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

రామజన్మభూమి తీర్థ క్షేత్ర అక్షింతల పంపిణీ ..

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌లోని పలు బస్తీలలో గురువారం శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి అక్షింతలను అందజేశారు. స్థానిక నాయకులు ఇంద్రసేనారెడ్డి, వినేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం జనవరి 4

మల్లేపల్లిలో నాంపల్లి ఎమ్మెల్యే పర్యటన

మెహిదీపట్నం జనవరి 4 : మల్లేపల్లి డివిజన్ మాంగార్‌బస్తీలో ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ పర్యటించి ప్రజాపాలన కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాంగార్‌బస్తీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ ఫెరోజ్‌ఖాన్, ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ఒకరికొకరు ఎదురు పడగా కొద్ది సేపు ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు ఇరు వర్గాలను సముదాయించి అక్కడి నుంచి పంపించడంతో పరిస్థితి సద్దుమణిగింది.

టీఎస్‌సీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

● ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా శాఖ అధ్యక్షుడు నరేందర్‌రావు

సుల్తాన్‌బజార్, జనవరి 4. తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 టేబుల్ క్యాలెండర్‌ను గురువారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా శాఖ అధ్యక్షుడు నాగులవంచ నరేందర్ రావు, కార్యదర్శి సత్యనారాయణ జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు శ్యాం సుందర్, ఆశోక్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు మహేందర్, కార్య ని ర్వాహణ కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు ఆనంద్, సురేశ్, బాలరాజ్, సుదర్శన్, ప్రసాద్ పాల్గొన్నారు.

వాణిజ్య పన్నుల శాఖ క్యాలెండర్..

వాణిజ్య పన్నుల శాఖ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జాయింట్ కమిషనర్ దీపారెడ్డి తదితరులు

అబిడ్స్, జనవరి 4 : వాణిజ్య పన్నుల రాబడులను పెంచేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ దీపారెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఎన్జీవోస్ యూనియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. యూనియన్ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ప్రధానకార్యదర్శి సుజత్‌అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలాలుద్దీన్, కోశాధికారి సయ్యద్ మొహియుద్దీన్, అసోసియేట్ ప్రెసిడెంట్ టి. ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడు పి. రమేశ్‌కుమార్, మధుసూదన్, సం యుక్త కార్యదర్శి చంటి, బాపిరాజు, హరిబాబు, ఎంఏ ఖదీర్, లక్ష్మి, బాలకృష్ణ, రాజ్‌కుమార్, జాయింట్ కమిషనర్ దీపారెడ్డిని ఆమె చాంబర్‌లో కలిసి క్యాలెండరను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు దీపారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విజయశేఖర్ కూచిపూడి నృత్యం అద్భుతం..

కూచిపూడి నృత్యప్రదర్శన ఇస్తున్న ప్రముఖ నాట్యగురువు విజయశేఖర్

రవీంద్రభారతి, జనవరి 4: ప్రముఖ సాంస్కృతిక సంస్థ రాగా సప్త స్వరం సాంస్కృతిక సేవా సంస్థ 35వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో నాట్యగురువు విజయశేఖర్ కాంచి రాజు బృందంచే నిర్వహించిన కూడిపూడి నృత్య ప్రదర్శన వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రముఖ సినీ నటులు మురళీమోహన్ విచ్చేసి జ్యోతిప్రజ్వలనం చేసి ప్రముఖ నాట్యగురువు విజయశేఖర్‌ను అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. శాస్త్రీయ కళలు మన పూర్వీకులు ప్రసాదించిన ప్రాచీన సంపందని , ఆ కళలకు నేడు అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. అంతరించి పోతున్న కళలను పరిరక్షించే బాధ్యత ప్రభుత్వాలు, నాట్యగురువులపై ఉందన్నారు. భవిష్యత్ తరాలకు శాస్త్రీయ కళలు అయిన కూచిపూడి, భరతనాట్యం వంటి నృత్యాలను అందించాలన్నారు. విజయశేఖర్ శివతాండవ నృత్యం వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో కోమల మధు, శణ్ముఖ శివప్రసాద్, ఉదయ్‌కుమార్ ప్రమోద్‌కుమార్, సుజాత వింజమూరి, మల్లిక మాధురి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా బి.బాల్‌రాజ్

బి.బాల్‌రాజ్‌కు నియామక పత్రం అందజేస్తున్న సీతారాంరెడ్డి

చాంద్రాయణగుట్ట, జనవరి 4 : ఉప్పుగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా బొడిగెల బాల్‌రాజ్ నియమితులయ్యారు. గురువారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ముప్పిడి సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సార్టీ కాలనీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో బాల్‌రాజ్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. డివిజన్‌లో పార్టీ బలోపేతంతో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల తరుపున పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు రామచంద్రం, దర్శన్, పెద్దయ్య, పృథ్వీరాజ్, సంజయ్ కుమార్, చింటూ పాల్గొన్నారు.

ప్రజాపాలన కేంద్రం సందర్శన..

కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్, టోలిచౌకి, దత్తాత్రేయనగర్ కాలనీ డివిజన్‌లలో గురువారం ప్రజాపాలన కేంద్రాలను ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైద్రాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు దరఖాస్తులు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అసదుద్దీన్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్, దత్తాత్రేయనగర్ కాలనీ కార్పొరేటర్‌లు ఎండీ. నసీరుద్దీన్, జాకీర్‌బాక్రీ తదితరులు పాల్గొన్నారు. –మెహిదీపట్నం జనవరి 4

అయ్యప్ప స్వామి పడిపూజ ..

లంగర్‌హౌస్ డివిజన్ సంగం రామాలయం సన్నిధానంలో లింగారెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములు స్వామివారికి వరాహస్వామి అలంకరణను చేశారు. గురుస్వాములు ప్రభాకర్‌రెడ్డి, భరత్‌రావు, శ్రీనివాస్ యాదవ్, సదాపటేల్ పాల్గొన్నారు. – మెహిదీపట్నం జనవరి 4

అడ్వకేట్ జనరల్‌కు సత్కారం ..

రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌గా నియమితులైన సుదర్శన్‌రెడ్డిని పలువురు కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తెలంగాణ వీఆర్ఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోల్కొండ సతీశ్ కుమార్, టీపీసీసీ నాయకులు ప్రముఖ న్యాయవాది సత్తి ప్రకాశ్‌రెడ్డి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. – అబిడ్స్, జనవరి 4

టోలిచౌకిలో అవధి దస్తార్‌ఖాన్ ప్రారంభం

నానల్‌నగర్ డివిజన్ టోలిచౌకిలో అవధి దస్తార్ ఖాన్‌ను నిర్వాహకులు ప్రారంభించారు. హైదరాబాది బిర్యాని వంటకాలకు విభిన్నంగా అవధి దస్తార్ ఖాన్ వంటకాలు ఉంటాయని మేనేజింగ్ పార్టనర్ విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. లక్నోలోని నవాబ్స్, కబాబ్స్ ల్యాండ్ నుంచి నోరూరించే అవధి వంటకాలను హైదరాబాద్‌లోని ఆహార ప్రియులను అలరించడానికి సిద్ధం చేశామని చెప్పారు. రుచికరమైన ఉల్టా తవ్వా పరాటా, లక్నో స్వీట్ ఫెర్నీ, మటన్ గెలౌటీ కబాబ్, మటన్ నహరి, చికెన్ అఫ్ఘాని, చికెన్ కత్తి కబాబ్ తదితర ఆహార పదార్థాలు అవధి దస్తార్‌ఖాన్‌లో ప్రత్యేకంగా అందుబాటులో ఉంటాయని విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. – మెహిదీపట్నం జనవరి 4

తప్పిపోయిన బాలుడు.. తల్లిదండ్రులకు అప్పగింత

ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో బాలుడిని తండ్రికి అప్పగిస్తున్న పోలీసులు

మెహిదీపట్నం జనవరి 4: ఆడుకుంటూ తప్పిపోయిన బాలుడి ఆచూకీని పోలీసులు గంటల వ్యవధిలో కనుగొని తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం....ఆసిఫ్ నగర్ కిషన్ నగర్‌లో నివసించే మజహర్ అలీ ఖాన్ కుమారుడు మూడు సంవత్సరాల అద్నాన్ అలీ ఆడుకుంటూ తప్పిపోయాడు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు వాట్సప్ గ్రూప్‌లలో వివరాలను పెట్టారు. వెంటనే స్పందించిన పోలీసులు విచారణ చేపట్టి బాలుడిఆచూకీని ఆసిఫ్‌నగర్ చంద్రావైన్స్ సమీపంలో కనుగొన్నారు.అనంతరం బాలుడి తండ్రి మజహర్ అలీని పిలిపించి బాలుడిని అప్పగించారు.